ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 55 | పేజీలు: 6 | వెల: రూ.3/- | శనివారం 7 జూన్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# కశ్మీర్‌లో అభివృద్ధిని ఎవ్వరూ ఆపలేరు

ప్రపంచంలోనే
ఎత్తైన బ్రిడ్జిగా నిలిచిన వంతెన
రైలువంతెన ప్రారంభించిన ప్రధాని మోదీ
బ్రిటిషర్లు చేయలేని పనిని
చేసి చూపారన్న ఒమర్



శ్రీనగర్ జూన్ 6 (ప్రభాత ఉదయం)

చినాబ్ వంతెన ప్రారంభోత్సవం జమ్మూకశ్మీర్ పురోగతికి ప్రతిబింబమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా.. కశ్మీర్‌లో అభివృద్ధిని ఆపలేరన్నారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత తొలిసారి కశ్మీర్ లోయలో పర్యటించిన ప్రధాని.. ప్రపంచంలోనే ఎత్తైన బ్రిడ్జిగా నిలిచిన చినాబ్ వంతెనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మోదీ మాట్లాడుతూ పహల్గాం దాడి, ఆపరేషన్ సిందూర్ గురించి ప్రస్తావించారు. ఉగ్రవాదులకు తగిన గుణపాఠం చెప్పామని పునరుద్ఘాటించారు. మన పొరుగు దేశం పర్యాటకానికి, మానవత్వానికి వ్యతిరేకం. మన పర్యాటకాన్ని దెబ్బతీసి పేదల పొట్టగొట్టాలని చూస్తోంది. ఆదిల్ హుస్సేన్ గుర్రం మీద పర్యాటకులను తీసుకెళ్లే పోనీవాలా. తన కుటుంబాన్ని పోషించేందుకు కష్టపడే ద

..మిగతా 2లో

# ఆ దెయ్యాలకు నాయకుడు సమాధానం చెప్పాలి



కూతురు ప్రశ్నలకు సమాధానం చెప్పలేని కేసీఆర్
బీఆర్ఎస్ కాదు.. అదో దయ్యాల రాజ్యసమితి
కవిత వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం
ఆలేరులో పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన
యాదగిరిగుట్ట పర్యటనలో సీఎం రేవంత్ విమర్శలు

యాదగిరిగుట్ట జూన్ 6 (ప్రభాత ఉదయం)

బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేయమని ఆ పార్టీ నాయకులు కేసీఆర్ దగ్గరకొచ్చారని కవిత మీడియాకు చెప్పిన విషయం తెలిసిందే. అయితే ఈ విషయంపై కేసీఆర్ క్లారిటీ ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆ ఇంటి బిడ్డనే చుట్టూ దెయ్యాలు ఉన్నాయని చెప్పినా.. ఆ దెయ్యాల నాయకుడు సమాధానం చెప్పడం లేదని పరోక్షంగా కేసీఆర్‌ని ఎద్దేవా చేశారు. అది బీఆర్ఎస్ కాదు.. డీఆర్ఎస్( దెయ్యాల రాష్ట్ర సమితి)అని బీఆర్ఎస్ పార్టీపై విమర్శలు గుప్పించారు ముఖ్యమంత్రి. ఈ కొరివి దెయ్యాలను తెలంగాణ పొలిమేరల వరకు తరిమికొట్టాలని రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో కేసీఆర్ వాసాలమర్రికి వచ్చి ఆకుల ఆగవ్వకు అల్లనేరేడు పండు ఇచ్చి ఆసుపత్రిపాలు చేశాడని రేవంత్ రెడ్డి అన్నారు. వాసాలమర్రిలో ఇండ్లు కూలగొట్టి స్మశానంగా మార్చాడని ఆరోపించారు. పదేళ్లు రాష్ట్రాన్ని దోచుకుతిన్న రాబందులు మమ్మల్ని ప్రశ్నిస్తారట.. కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇస్తేనే కేసీఆర్ ఆగమాగం అయితుందని చెప్పారు. జవాబు చెప్పాల్సింది పోయి కేసీఆర్ విమర్శలు చేస్తున్నడని

..మిగతా 2లో



# బనకచర్లపై సుప్రీంలో కేసు వేస్తాం

అబద్దాలతో కాలం గడుపుతున్న సిఎం, మంత్రులు
ఎపి గోదావరి, కృష్ణాలు దోచుకుంటున్నా కళ్లు తెరవరా
కేంద్రంతో పోరాటం చేయకుండా బిజెపి సైలెంట్ అయ్యింది
ఉద్యోగులకు డిఎపై కేబినేట్‌లో ఇంతగా చర్చలా
ప్రభుత్వం తీరుపై మండిపడ్డ హరీష్ రావు

సిద్దిపేట, జూన్ 6 (ప్రభాత ఉదయం)

అబద్దాలకు బ్రాండ్ అంబాసిడర్ రేవంత్ రెడ్డి అనుకున్నం, కానీ ఆయన్ని మించి తాత అయ్యిండు ఉత్తమ్ కుమార్ రెడ్డి అని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఉత్తమ్ అబద్దాలు చూస్తే గోబెల్స్ అనేవాడు ఉంటే ఉరి పెట్టుకునేవాడు అని హరీశ్‌రావు అన్నారు. దుబ్బాకలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు- బీజేపీ ఎంపీలపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వ కేబినెట్ సమావేశం నిరాశపరిచిందని

..మిగతా 2లో



నేను పారిపోయాను...
# దొంగను కాను

గౌరవప్రదమైన జీవితం కోసం
ఎదురు చూస్తున్నాను
నెటిజన్ల కామెంట్లపై విజయ మాల్యా స్పందన

లండన్, జూన్ 6 (ప్రభాత ఉదయం)

బ్యాంకులకు రూ.వేల కోట్లు- ఎగవేసి విదేశాల్లో దాక్కొన్న బిలియనీర్ విజయ్ మాల్యా ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మనీలాండరింగ్ కేసులో అరెస్టయ్యే పరిస్థితులు ఉన్నాయి కాబట్టే తాను భారత్‌ను వీడానని పేర్కొన్నారు. దొంగతనం చేయలేదని.. అసలు దొంగతనం ఎక్కడ జరిగిందని ప్రశ్నించారు. తాను భారత్ నుంచి పారిపోయానని.. కానీ దొంగను కానని అన్నారు. భారత్ నుంచి వెళ్లిపోయినందుకు నన్ను దేశం నుంచి పారిపోయిన వ్యక్తి అని పిలవండి. కానీ దొంగ అని ముద్ర వేయకండి. కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ రుణాల విషయంలో మోసం చేసినట్లు- విజయ్ మాల్యా

..మిగతా 2లో

కాళేశ్వరం రిపోర్ట్
# త్వరగా బయట పెట్టాలి



తాత్సారం చేస్తే వదిలే ప్రసకక్తి లేదు
కంఠంపై తుపాకి పెట్టినా నిజాలే చెబుతా
తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టుకు మహారాష్ట్ర ఒప్పుకోలే
కేబినేట్ ఆమోదం తరవాత త్రీమెన్ కమిటీ వేశారు
కాళేశ్వరం నిర్ణయం మొత్తం కెసిఆర్‌దే
జస్టిస్ ఘోష్ కమిషన్ విచారణలో ఈటెల వెల్లడి

హైదరాబాద్, జూన్ 6 (ప్రభాత ఉదయం)

కాళేశ్వరం రిపోర్ట్ త్వరగా బయట పెట్టాలని.. రిపోర్ట్ విషయంలో తాత్సారం చేస్తే వదిలే ప్రసక్తి లేదని బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. కాళేశ్వరం విచారణ అనంతరం ఎంపీ మీడియాతో మాట్లాడుతూ.. కంఠంపై తుపాకీ పెట్టినా ఈటెల నిజమే

..మిగతా 2లో

# నీట్ వాయిదా

ఆగస్టు 3న
నిర్వహించనున్న ఎన్‌బీఈ

2

రాజ్యసభకు కమల్ హాసన్
# నామినేషన్



చెన్నై, జూన్ 6 (ప్రభాత ఉదయం)

మక్కల్ నీది మయ్యం పార్టీ అధినేత, ప్రముఖ నటుడు కమల్ హాసన్ శుక్రవారం రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేశారు. చెన్నై సెక్రటేరియట్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే. స్టాలిన్, మంత్రి ఉదయ నిధి స్టాలిన్ సహా పలువురు నేతలు హాజరయ్యారు. ఆయనతో పాటు ప్రస్తుతం రాజ్యసభ ఎంపీగా ఉన్న న్యాయవాది విల్సన్, ఎస్ఆర్ శివలింగం, రుక్కయ్య మాలిక్ అలియాస్ కవిగ్నార్ సల్మా సైతం డీఎంకే తరఫున నామినేషన్ దాఖలు చేశారు. మరో ఇద్దరు అన్నా డీఎంకే నేతలు రాజ్యసభకు నామినేషన్ వేశారు. ఇటీవల తన తాజా చిత్రం 'థగ్ లైఫ్' ఈవెంట్‌లో కన్నడ భాషపై ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. దీంతో బుధవారం వేయాల్సిన రాజ్యసభ నామినేషన్‌ను కమల్ హాసన్ వాయిదా వేసుకున్నారు. ఈ సినిమా వ్యవహారాలు పూర్తయిన తర్వాతే నామినేషన్ వేయాలని భావిస్తున్నట్లు

..మిగతా 2లో

# ఆ దెయ్యాలకు నాయకుడు సమాధానం చెప్పాలి

మొదటి పేజీ తరువాయి...

చెప్పుకొచ్చారు. ఆలేరు నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన ప్రగతిబాట బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులతో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేశామని రేవంత్ రెడ్డి అన్నారు. తిరుమల తరహాలోనే యాదగిరిగుట్ట టెంపుల్ డెవలప్మెంట్ బోర్డును ఏర్పాటు చేయాలని నిర్ణయాన్ని ప్రకటించారు. యాదగిరిగుట్ట ఆలయం ఆధ్వర్యంలో మెడికల్ కళాశాలను యూనివర్సిటీ స్థాయికి అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. 2024 నవంబర్ 8న పాదయాత్ర చేసి మూసీ నదిని ప్రక్షాళన చేసి తీరతామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ఎవరు అడ్డుపడినా మూసీ పునరుజ్జీవనం చేసి తీరుతామని ఆయన పునరుద్ఘాటించారు. మోదీ సబర్మతి, గంగా నది ప్రక్షాళన చేసుకోవచ్చు గానీ మేం మూసీ ప్రక్షాళన చేసుకోవద్దా అని అన్నారు. నల్లగొండల బిడ్డలు మూసీ మురికి కూపంలో బ్రతకావాల్సిందేనా? ఈ గడ్డ చైతన్యానికి మారుపేరన్నారు. నిజాం నవాబులను తరిమిన చరిత్ర నల్లగొండది. ఎవరో ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తే నల్లగొండ బిడ్డలు చూస్తూ ఊరుకోరని ముఖ్యమంత్రి అన్నారు.





# కాళేశ్వరం రిపోర్ట్ త్వరగా బయట పెట్టాలి

మొదటి పేజీ తరువాయి...

మాట్లాడుతారని స్పష్టం చేశారు. ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు డిజైన్లు, నిర్మాణంతో సంబంధం ఉందా అని కమిషన్ అడిగిందని.. తనకేం సంబంధం లేదని చెప్పానన్నారు. కాళేశ్వరం కార్పొరేషన్‌పై అధికారం ఉండేదా అని అడగ్గా.. తనకు ఎలాంటి అధికారం లేదని చెప్పినట్లు తెలిపారు. కాళేశ్వరం నిర్మాణం క్వాలిటీ- గురించి ఇంజనీర్లు చూసుకోవాలని.. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హరీష్ నాయకత్వంలో కేబినెట్ సబ్ కమిటీ వేశారన్నారు. మంత్రివర్గ ఉపసంఘం, సీడబ్ల్యూసీ రిపోర్ట్ ఆర్థిక శాఖ ముందు పెట్టారని తెలిపారు. నిజాయితీగా ఉండాలని కోరే పార్టీ బీజేపీ అని ఎంపీ తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు సృష్టికర్త కేసీఆర్ అని ఆయనే చెప్పుకున్నారని.. ప్రాజెక్టు కట్టాలనే ఆలోచన ఆనాటి ప్రభుత్వానిదే అని స్పష్టం చేశారు. కాళేశ్వరంపై నిర్ణయం తీసుకుంది కేసీఆర్ అని.. అప్పుడు ఆయనే బాస్ అన్నారు. 25 ఏళ్ల రాజకీయ జీవితంలో ఏ పార్టీలో ఉన్నా విలువలతో ఉన్నట్లు తెలిపారు. తెలంగాణలో మొట్టమొదటి ఆర్థిక మంత్రిగా పనిచేశానన్నారు. తెలంగాణ సాధించుకుంది నీళ్లు, నిధులు, ఉద్యోగాల కోసమని చెప్పారు. 2006లో తుమ్మిడిహట్టి రూ.16 వేలు ఉంటే 2015లో రూ.38 వేల కోట్లకు పెరిగిందన్నారు. తుమ్మిడిహట్టి దగ్గర కట్టాలని అనుకున్నా మహారాష్ట్ర ఒప్పుకోలేదన్నారు. మూడు బ్యారేజీలు సీడబ్ల్యూసీ రిపోర్ట్, టెక్నికల్ కమిటీ- ఆధ్వర్యంలో కట్టారన్నారు. మూడు బ్యారేజీలు సబ్ కమిటీ, టె-క్నికల్ కమిటీ రిపోర్టు ఆధారంగా కట్టారని వెల్లడించారు. మొదట రూ.63వేల కోట్ల అంచనాతో ప్రారంభం అయితే.. రైతుల డిమాండ్ మేరకు రూ.82 వేల కోట్లకు పోయిందన్నారు. కాళేశ్వరం కార్పొరేషన్ ఏ పర్పస్ కోసం పెట్టారని కమిషన్ ప్రశ్నిస్తే.. కాళేశ్వరం కార్పొరేషన్‌కు ఫైనాన్స్ శాఖకు సంబంధం లేదని చెప్పినట్లు తెలిపారు. 'మా బతుకులో నిబద్ధతతో ఉంది... నా గొంతుపై తుపాకీ పెట్టినా నిజాలే మాట్లాడతా. ఎవరు పిలిచినా ఎక్కడైనా నిజాలే చెప్తా. కొందరు బట్టకాల్చి మీదేస్తే నాకేమీ కాదు' అని అన్నారు. మూడు బ్యారేజీలు రూ.10వేల కోట్ల లోపే అని చెప్పారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్‌ను త్వరగా బయటపెట్టాలని.. నిజమైన దోషులు ఎవరో ప్రభుత్వం తేల్చాలని రాజేందర్ డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవకతవకలపై పీసీ ఘోష్ కమిషన్ విచారణ కొనసాగుతోంది. శుక్రవారం బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ కమిషన్ ముందు విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓపెన్ కోర్టులో ఈటెలతో అంతా నిజమే చెప్తానని కమిషన్ ప్రమాణం చేయించింది. అనంతరం కమిషన్ ప్రశ్నలు సంధించింది. కమిషన్ ముందు 113వ సాక్షిగా మాజీ మంత్రి హాజరయ్యారు. దాదాపు 40 నిమిషాల పాటు- విచారణ సాగింది. బ్యారేజీల నిర్మాణం, కాళేశ్వరం కార్పొరేషన్, డీపీఆర్‌పై మొత్తం 19 ప్రశ్నలను కమిషన్ సంధించింది. కేబినెట్ నిర్ణయం తీసుకున్న తర్వాతే మూడు బ్యారేజీల నిర్మాణం మొదలుపెట్టామని చెప్పారు. తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర ఒప్పుకోలేదని తెలియజేశారు. మహారాష్ట్ర ఒప్పుకోకపోవడంతో 150 నుంచి 148 కుదించామన్నారు.

# కశ్మీర్‌లో అభివృద్ధిని ఎవ్వరూ ఆపలేరు

మొదటి పేజీ తరువాయి...

మాజీ మంత్రి హరీష్ రావువ్యాఖ్యలు అతడు.. ఆ రోజు ఉగ్రవాదులతో వీరోచితంగా పోరాడాడు. అతడినీ ఉగ్రవాదులు పొట్టనబెట్టుకున్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో వెనక్కి తగ్గేది లేదు. పాక్ కుయుక్తులను భారత్ ఎప్పటికప్పుడు ఎండగడుతూనే ఉంటుందన్నారు.. ఉగ్ర కుట్రలకు దీటుగా బదులిస్తున్నాం. కశ్మీర్‌లో పర్యాటకాన్ని ధ్వంసం చేయాలని, దేశంలో అల్లర్లు సృష్టించాలని పహల్గాంలో ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డారు. అమాయక ప్రజల ప్రాణాలు పొట్టనబెట్టుకున్నారు. దానికి ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్‌తో మన శక్తి ఏంటో చూపించాం. సరిగ్గా నెల రోజుల క్రితం పొరుగు దేశంలోని ఉగ్ర స్థావరాలను నేలమట్టం చేశాం. పాక్ నాయకత్వానికి నిద్ర లేకుండా చేశాం. ఎన్ని కుట్రలు పన్నినా కశ్మీర్ అభివృద్ధిని అడ్డుకోలేరని మోదీ పునరుద్ఘాటించారు. ఈఫిల్ టవర్ కన్నా ఎత్తైన వంతెనను నిర్మించుకున్నాం. భారత ఇంజినీరింగ్ నైపుణ్యానికి చినాబ్ బ్రిడ్జ్ ఓ ప్రతీక. ఈ వంతెన నిర్మాణంతో ఈ ప్రాంతం పర్యాటక ఆకర్షణగా నిలుస్తుంది. ఈ బ్రిడ్జ్ నిర్మాణంలో ఎన్నో సవాళ్లు ఎదురైనా మాతా వైష్ణోదేవి ఆశీర్వాదంతో ఇది సాధ్యమైంది. ఈ రోజుతో భారత రైల్వే నెట్‌వర్క్‌తో కశ్మీర్ కూడా అనుసంధానమైంది. ఇక కశ్మీర్ నుంచి కన్యాకుమారి అనేది వాస్తవ రూపంలోకి వచ్చినట్లయ్యింది. ఈ రోజు కోసం అనేక తరాలు ఎదురు చూశాయి. సీఎం ఒమర్ అబ్దుల్లా కూడా 8వ తరగతి నుంచే ఈ ప్రాజెక్ట్ కోసం కలలు కన్నారు. ఇప్పుడు భాజపా ప్రభుత్వం దాన్ని నెరవేర్చిందని ప్రధాని మోదీ తెలిపారు. శతాబ్దాల కలను నెరవేరుస్తూ ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే ఆర్చ్ బ్రిడ్జి చీనాబ్ రైల్ బ్రిడ్జిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం నాడు ప్రారంభించారు. కట్‌డా నుంచి కాశ్మీర్‌కు వెళ్లే వందేభారత్ రైలుకు జెండా ఊపడం ద్వారా వంతెన అందుబాటులోకి వచ్చింది. బ్రిటిషర్ల కాలం నాటి ప్రణాళిక ఇన్నేళ్లకు కార్యరూపం దాల్చిందంటూ ప్రధాని మోదీపై కాశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా ప్రశంసలు కురిపించారు. బ్రిటిషర్లు చేయలేని పని మోదీ చేశారని ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన కార్యక్రమంలో ఒమర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ -ట్రైన్ సర్వీస్ కోసం ఎందరో కలలు కన్నారని, బ్రిటిషర్లు ఆ పని చేయలేకపోయినప్పటికీ ప్రధాని దానిని పూర్తి చేశారన్నారు. ఇప్పుడు కాశ్మీర్ లోయకు యావద్దేశంతో అనుసంధానం జరిగిందని అన్నారు. ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్ లింగ్ ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన చినాబ్ వంతెన మోడ్రన్ ఇంజనీరింగ్ అద్భుతంగా నిలిచింది. 1,315 మీటర్ల పొడవు, 359 మీటర్ల ఎత్తుతో నిర్మించిన ఈ వంతెన ప్రపంచంలో ఎత్తైన ఐఫిల్ టవర్ టవర్ కంటే 30 మీటర్లు ఎక్కువ కావడం విశేషం. 2002లో అటల్ బిహారీ వాజ్‌పేయి హయాంలో ఈ ప్రాజెక్టుకు రూపకల్పన జరిగింది. 23 ఏళ్ల తర్వాత ప్రధానమంత్రి మోదీ దీనిని సాకారం చేశారు. చీనాబ్ బ్రిడ్జి వంతెన ప్రారంభోత్సవానికి రాజకీయ ప్రాధాన్యత ఉందని ఒమర్ అబ్దుల్లా పేర్కొంటూ, ఇందుకు గత నాయకులు ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. త్వరలోనే జమ్మూకాశ్మీర్‌కు తిరిగి రాష్ట్ర హోదా లభిస్తుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. అటల్ బిహారీ వాజ్‌పేయి పేరును ఈ సందర్భంగా గుర్తుచేసుకోకుంటే తాను తప్పుచేసిన వాడినవుతానని సీఎం అన్నారు. తాను 8వ తరగతిలో ఉన్నప్పుడు ప్రాజెక్టుకు శంకుస్థాపన జరిగిందని ఒమర్ గుర్తుచేసుకున్నారు. ఇప్పుడు తన వయస్సు 55 ఏళ్లని, ఇప్పటికి ప్రాజెక్టు పూర్తయిందని చెప్పుకొచ్చారు. ఈ ప్రాజెక్టులు జాతీయ ప్రాధాన్యత కలిగినవిగా వాజ్‌పేయి హోదా ఇవ్వడం, అలాగే బడ్జెట్‌ను పెంచడం వల్లే నేడు ఇది సాకారమైందని అన్నారు. జమ్మూకాశ్మీర్‌లోని అనంతనాగ్ స్టేషన్ నుంచి బనిహాల్ టన్నెల్, కాత్రా స్టేషన్, ఇప్పుడు చీనాబ్ బ్రిడ్జ్. ఇలా ప్రతి కీలక ప్రాజెక్టులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాలుపంచుకునే అవకాశం కలగడం తన అదృష్టమని ఒమర్ అబ్దుల్లా అన్నారు. ఈ వంతెన లాగానే పలు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు శరవేగంగా నిర్మాణమవుతున్నాయని చెప్పారు. చీనాబ్ రైల్వే బ్రిడ్జి అంటే కేవలం స్టీలు, కాంక్రీట్‌తో నిర్మితమైనదే కాదని, తరతరాల ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపమని తెలిపారు. జమ్మూకశ్మీర్ ప్రజలకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటు-ందని చెప్పారు.

# కేటీఆర్‌కు సుప్రీం నోటీసులు

**న్యూఢిల్లీ జూన్ 6 (ప్రభాత ఉదయం)**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ చేసిన రూ.25వేల కోట్ల అవినీతి ఆరోపణల కేసులో సుప్రీం నోటీసులిచ్చింది. కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం సుప్రీంలో విచారణ జరిగింది. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ సతీశ్ చంద్రశర్మతో కూడిన ధర్మాసనం పిటిషన్‌ను విచారించింది. మూసీ ప్రక్షాళన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.25 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడిరదంటూ కేటీఆర్ గతంలో ఆరోపణలు చేశారు. దీంతో కేటీఆర్ చేసిన ఆరోపణలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ.. ఉట్నూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ నేత ఫిర్యాదుతో కేటీఆర్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. తనపై నమోదైన కేసును కొట్టివేయాలని గతంలోనే కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. వాదనలు విన్న హైకోర్టు.. కేటీఆర్‌పై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టి వేస్తూ తీర్పు ఇచ్చింది. అయితే హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుగుణ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై శుక్రవారం విచారణ జరుగగా.. పిటిషన్‌పై సమాధానం చెప్పాలంటూ కేటీఆర్‌కు సుప్రీం ధర్మాసనం నోటీసులు జారీ చేసింది.

# నీట్ వాయిదా

**న్యూఢిల్లీ జూన్ 6 (ప్రభాత ఉదయం)**



నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ నీట్-2025 పరీక్షను వాయిదా వేయాలన్న నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ అభ్యర్థనకు దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఆమోదం తెలిపింది. జూన్ 15వ తేదీన జరగాల్సిన పరీక్షను ఆగస్టు 3వ తేదీన నిర్వహించేందుకు అనుమతి ఇచ్చింది. ఈ పిటిషన్ విచారణ సందర్భంగా న్యాయమూర్తి పీకే మిశ్రా నేతృత్వంలోని బెంచ్.. పరీక్ష వాయిదాపై కేంద్రాన్ని, ఎన్‌బీఈని ప్రశ్నించింది. 'ఇంకా రెండు నెలలు పరీక్షను వాయిదా వేయటం ఎందుకు..జులై రెండు లేదా మూడో వారంలో పరీక్ష నిర్వహించవచ్చుగా' అని అడిగింది. కేంద్రం తరపున అదనపు సోలిసిటర్ జనరల్ కేఎం నటరాజ్ స్పందిస్తూ..' లాజిస్టికల్ సవాళ్ల కారణంగా పరీక్ష వాయిదా పడిరది. పరీక్ష కేంద్రాల సంఖ్యను రెట్టింపు చేయడం, కఠినమైన భద్రతా ఏర్పాట్లను చేపట్టడం వంటి వాటి కోసం ఈ నిర్ణయం తీసుకోవటం జరిగింది. చిన్న పొరపాట్లు- పరీక్ష ప్రక్రియపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. అందుకే పరీక్షను వాయిదా వేయడానికి ఎన్బీఈ నిర్ణయించిందని తెలిపారు. అనంతరం న్యాయమూర్తి మిశ్రా మాట్లాడుతూ.. ' పరీక్ష ఎప్పుడు జరిగినా నిష్పక్షపాతంగా, సమగ్ర భద్రతతో జరగాలని స్పష్టం చేశారు. గత వారం ఇచ్చిన తీర్పును కూడా సుప్రీంకోర్టు ప్రస్తావించింది. అప్పటి నుంచి మీరు ఏం చేశారంటూ ఎన్‌బీఈని ప్రశ్నించింది. దీనిపై ఎన్‌బీఈ మాట్లాడుతూ.. ' పరీక్ష విషయంలో మేము ఏమాత్రం రాజీ పడదలచుకోవడం లేదని స్పష్టం చేసింది. కాగా, నీట్ పీజీ పరీక్షను రెండు షిఫ్టుల్లో జరపడానికి పర్మిషన్ కోరుతూ ఎన్‌బీఈ గతంలో సుప్రీం కోర్టును ఆశ్రయించింది. దానిపై విచారణ జరిపిన కోర్టు ఎన్‌బీఈ ప్రతిపాదనను తోసిపుచ్చింది. రెండు షిఫ్టుల్లో పరీక్షలు జరిగితే విద్యార్థులపై చెడుగా ప్రభావం చూపే అవకాశం ఉందని అభిప్రాయపడిరది. దేశ వ్యాప్తంగా ఒకే షిఫ్టులో పరీక్ష పెట్టాలని తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలోనే పరీక్ష ఒకే షిఫ్టులో జరపడానికి మరింత సమయం కావాలని బోర్డు కోరింది. దీనిపై శుక్రవారం విచారణ జరిపిన కోర్టు ఆగస్టు 3వ తేదీన పరీక్ష జరపడానికి అవకాశం కల్పించింది. ఒకే షిఫ్ట్‌లో పరీక్షను ముగించాలని ఇటీవల అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పరీక్ష నిర్వహణ తేదీని జూన్ 15 నుంచి మార్చుకునేందుకు వీలు కల్పించింది.

# బనకచర్లపై సుప్రీంలో కేసు వేస్తాం

మొదటి పేజీ తరువాయి...

చేశారు. ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం మరిచిపోయిందన్నారు. గాలి మోటార్‌పై తిరుగుతూ గాలి మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఒక్క డీఏ ఇచ్చేందుకు ముచ్చటగా మూడు కమిటీలు వేశారని... దీనికి కేబినెట్‌లో అయిదు గంటల చర్చ చేశారని వ్యాఖ్యలు చేశారు. ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం నిట్ట నిలువునా ముంచుతోందన్నారు. తక్షణమే మూడు డీఏలు చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. ఉద్యోగస్తులపై సర్కార్ కేసులు పెడుతోందన్నారు. ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు అప్పులు తెచ్చి గ్రామాల్లో పనులు నిర్వహిస్తున్నారని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అబద్ధాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మించిపోయారని వ్యాఖ్యలు చేశారు. ఉత్తమ్ కుమార్ ఏది మాట్లాడినా అబద్ధమే అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో క్రాప్ హాలిడే ప్రకటించిందన్నారు. 65 టీఎంసీల నీటిని ఉపయోగించకుండా చేసింది ఉత్తమ్ అంటూ ఆరోపించారు. నీతి ఆయోగ్ మీటింగ్‌లో ప్రధానిని రేవంత్ రెడ్డి ఎందుకు ప్రశ్నించలేదని అడిగారు. గోదావరి బనకచర్ల కోసం బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టు వెళ్తుందన్నారు. గోదావరి బనకచర్ల మీద బీజేపీ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. శ్రీశైలం రైడింగ్ ప్రాజెక్టు పనులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టును ఉత్తమ్ కుమార్ రెడ్డి అడ్డుకోవాలన్నారు. కాళేశ్వరం కుప్ప కూలిందని చెప్పే రేవంత్ రెడ్డి గంధమళ్ళకు నీళ్లు ఎక్కడి నుంచి వస్తాయని ప్రశ్నించారు. కాళేశ్వరం కూలిందని కాంగ్రెస్ ప్రభుత్వం గ్లోబల్ ప్రచారం చేస్తోందని మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను స్టే తెచ్చి ఆపిందే బిఆర్ఎస్, కేసీఆర్ అని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి విజయవాడకు పోయి చంద్రబాబును కలిసి బజ్జీలు తిని వచ్చిండు. అప్పటి నుంచి ఏం మాట్లాడటం లేదు. కృష్ణా నది జలాల్లో రాష్ట్ర చరిత్రలో ఎప్పుడు వాడనంత తక్కువ నీళ్లు వాడింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఆంధ్రాకు దాసోహం చేసి, ఖమ్మం, నల్లగొండ, మహబూబ్ నగర్‌లో పంటలను ఎండబెట్టింది కాంగ్రెస్. తాత్కాలిక కేటాయింపుల ప్రకారం, 65 టీ-ఎంసీలు తక్కువ వాడిన చేతగాని దద్దమ్మ ప్రభుత్వం. ఆరున్నర లక్ష ఎకరాలకు నీళ్లు ఇవ్వకపోవడమే, పంట ఎండబెట్టడమే. దీనికి సమాధానం చెప్పు, చెంపేలేసుకొని ముక్కు భూమికి రాయి ఉత్తమ్ కుమార్ రెడ్డి అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కేబినెట్‌లో బనకచర్ల గురించి మాట్లాడేందుకు సమయం లేదా? ఇంతకంటే ముఖ్యమైన అంశం ఇంకోటి ఉంటదా? ఐదు గంటలు కమిషన్లు, పర్సెంటీజీలు, హైకమాండ్‌కు పంపే మూటల గురించి మాట్లాడారా? 400 టీఎంసీల గోదావరి జలాలను అక్రమంగా ఏపీ తరలిస్తుంటే గుడ్లు అప్పగించుకొని చూస్తారా? సుప్రీం కోర్టుకు వెళ్లరా, కేంద్ర మంత్రిని కలవరా, నీతి అయోగ్‌లో సీఎం ఎందుకు మాట్లాడలేదు. ఉత్తమ్ కుమార్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నట్లు హరీశ్‌రావు పేర్కొన్నారు. అపెక్స్ కమిటి అనుమతి లేకుండా, అంతర్ రాష్ట్ర అనుమతి లేకుండా, గోదావరి ట్రిబ్యునల్ అనుమతి లేకుండా ప్రాజెక్టు కడుతుంటే ఎందుకు మౌనం. చంద్రబాబును ఎదురించే దమ్ము సత్తా లేదా, ఎందుకు లాగులు తడుస్తున్నాయి. ఎందుకు సుప్రీం కోర్టుకు వెళ్లరు, ఎందుకు ప్రధానిని ప్రశ్నించరు. బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారు. పూర్తిగా ఏపీకి దాసోహం అయిపోయారు. రాష్ట్రం స్పందించకుంటే సుప్రీం కోర్టుకు బిఆర్ఎస్ వెళ్తుందని చెప్పినం. ఇప్పటికీ ఆ మాటకు కట్టు-బడి ఉన్నామని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

## నేను పారిపోయాను...
# దొంగను కాను

మొదటి పేజీ తరువాయి...



ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దేశం విడిచి వెళ్లిపోయిన ఆయన మార్చి 2016 నుంచీ బ్రిటన్‌లో నివసిస్తున్నారు. మాల్యాను భారత్‌కు రప్పించడానికి కేంద్రం ప్రయత్నిస్తున్న విషయం విదితమే. తాను తీసుకున్న రుణాలకు అనేక రెట్లు బ్యాంకులు తన నుంచి వసూలు చేశాయని.. అందుకు సంబంధించిన అకౌంట్ స్టేట్‌మెంట్లను అందించాలని కోరుతూ ఆయన ఇటీవల కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. ఆర్‌సిబి విజయంతో మాల్యాచేసిన పోస్ట్‌పై వివాదంచెలరేగింది. ఆయన దొంగ అంటూ వ్యాఖ్యానించారు. దేశానికి వచ్చి ఎగవేతలను కట్టేయాలని సూచించారు. ఈ క్రమంలో మాల్యా స్పందించారు. ముందస్తు ప్రణాళికలో భాగంగానే 2016లో నేను భారత్ నుంచి విదేశాలకు వెళ్లాను. కొన్ని కారణాల వల్ల తిరిగి రాలేకపోయాను. ఈ దొంగతనం అనే విషయం ఎక్కడి నుంచి వచ్చింది. భారత్‌లో న్యాయమైన విచారణ, గౌరవప్రదమైన జీవితం ఉంటుందని హామీ ఇస్తే దేశానికి తిరిగి వచ్చే విషయం గురించి ఆలోచించేవాడిని.. కానీ ఆ విధంగా ఉండదని నాకు తెలుసని మాల్యా అన్నారు. కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ పునర్నిర్మాణ ప్రణాళికతో తాను అప్పటి ఆర్థిక మంత్రి ప్రణబ్ ముఖర్జీని సంప్రదించి.. తాను సమస్యల్లో ఉన్నట్లు ఆయనకు చెప్పానని మాల్యా అన్నారు. ఈ ఆర్థిక మాంద్యంలో పని చేయలేనని.. అందుకుగాను కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ విమానాల సంఖ్యను తగ్గించాలని, ఉద్యోగులను తొలగించాలని భావిస్తున్నట్లు- తెలిపానన్నారు. అయితే ఉద్యోగుల సంఖ్యను తగ్గించుకోవద్దని, బ్యాంకుల నుంచి మద్దతు లభిస్తుందని ప్రణబ్ ముఖర్జీ హామీ ఇచ్చారని పేర్కొన్నారు. అనంతరం పలు ఆర్థిక ఇబ్బందుల వల్ల తాను దేశాన్ని వీడాల్సి వచ్చిందని తెలిపారు.

## రాజ్యసభకు కమల్ హాసన్
# నామినేషన్

మొదటి పేజీ తరువాయి...


ఆయన ప్రకటించారు. థగ్ లైఫ్ చిత్రం గురువారం విడుదలవడంతో శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. తమిళనాడులో త్వరలో ఖాళీ కానున్న ఆరు రాజ్యసభ స్థానాలకు జూన్ 19న ఎన్నికలు జరగనున్నాయి. ఆరుగురు రాజ్యసభ సభ్యుల పదవీకాలం 2025 జూలై 25న ముగియనుండడంతో నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే జూన్ 2న ప్రారంభమైన నామినేషన్ల దాఖలు ప్రక్రియ జూన్ 9న ముగియనుంది. ఆరు సీట్లకు గానూ 4 స్థానాల్లో పోటీ చేయనున్నట్లు ఇప్పటికే డీఎంకే వెల్లడించింది. అందులోనే ఒక స్థానానికి మిత్రపక్షమైన ఎంఎన్ఎంకు కేటాయించింది.

## రాజేంద్రనగర్ జనచైతన్య ఫేజ్-2లో

# వృద్ధ దంపతుల దారుణ హత్య


షేక్ అబ్దుల్లా


తన ఇంట్లో హత్యకు గురై రక్తపు మడుగులో పడి ఉన్న షేక్ అబ్దుల్లా


షేక్ అబ్దుల్లా నివాసం ఉంటున్న భవనం


వివరాలు వెల్లడిస్తున్న రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్

### దొంగతనం కోసం వచ్చిన వారు ఈ హత్య చేశారా?

### తెలిసిన వారి పనా..? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్న పోలీసులు

### ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు

బుద్వేల్, జూన్6(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ జనచైతన్య ఫేజ్-2 లోని అబ్రిజ్ రెసిడెన్సీ అపార్ట్ మెంట్ యజమాని షేక్ అబ్దుల్లా(70), అతని భార్య రిజ్వానా (65) దారుణ హత్య కు గురైనారు. దొంగ తనానికి వచ్చిన వారు ఈ హత్య చేశారా... ?, వీరి వద్ద డబ్బులున్నాయని తెలిసిన వారు వాటిని దోచుకుని హత్య చేశారా.... అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గురువారం సాయంత్రం 5 గంటల సమయంలో ఫిజియోథెరఫీ చేయడానికి వచ్చామని చెప్పిన వారే ఈ హత్యకు పాల్పడి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఫిజియోథెరఫీ చేయడానికి ఒక మగ వ్యక్తి. ఒక అడవ్యక్తి వచ్చినట్లు తెలుస్తుండగా, ఆడవ్యక్తిగా బురఖా ధరించిన మహిళ కూడా మగ వ్యక్తి అయి ఉంటాడనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వివరాలు ఈ విదంగా ఉన్నాయి. %నగరంలోని రెడ్ హిల్స్ లో నివాసం ఉంటు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో బ్యాంకు మేనేజరుగా పనిచేసి పదవీ విరమణ పొందిన షేక్ అబ్దుల్లా, నగరంలోని ఓ ప్రైవేటు కాలేజీలో హెడ్ ఆఫ్ ది ఇనిస్టిట్యూట్ గా పనిచేసి పదవీ విరమణ పొందిన రిజ్వానా లు జనచైతన్య ఫేజ్ -2లో ఐదు వందల గజాల స్థలం కొనుగోలు చేసి ఐదంతస్థుల భవనాన్ని నిర్మించుకున్నారు. ఐదవ అంతస్తు, పెంట్ హౌజ్ కలిపి డూప్లెక్స్ ఇంటిని నిర్మించుకుని నెల రోజుల క్రితమే వారు ఇక్కడికి మకాం మార్చారు. మిగతా నాలుగు అంతస్థులు అద్దెకు ఇవ్వడానికి నిర్మాణం చేశారు.. వీరికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వారిలో ఇద్దరు అమెరికా లో ఉంటుండగా, మరో ఇద్దరు పిల్లలు లండన్ లో ఉంటున్నట్లు సమాచారం.

#### ఫిజియోథెరఫీ కోసమని వచ్చిన ఇద్దరు వ్యక్తుల పనేనా ఇది ?

గురువారం మద్యాహ్నం 5 గంటల సమయంలో ఇద్దరు వ్యక్తులు అపార్ట్ మెంట్ కు వచ్చి ఫిజియోథెరఫీ చేయడానికి వచ్చామని వాచ్ మెన్ రాజేశ్ కు తెలిపారు. వాచ్ మెన్ తన ఫోన్ ను%శీ%చి షేక్ అబ్దుల్లా కు ఫోన్ చేసి ఫిజియోథెరఫీ చేయడానికి ఇద్దరు వ్యక్తులు వచ్చారని తెలిపాడు. దానికి ఆయన పంపించండి అని చెప్పడంతో ఇద్దరు వ్యక్తులను డూప్లెక్స్ హౌజ్ కు పంపించాడు. వచ్చిన ఇద్దరిలో ఒక వ్యక్తి తలకు క్యాప్, ముఖానికి మాస్క్ ధరించి ఉన్నాడని, మరొక వ్యక్తి బురఖా ధరించి ఉన్నట్లు సంఘటన జరిగిన అనంతరం సీసీ పుటేజీలో చూస్తే తెలిసింది. తలకు టోపి ధరించిన వ్యక్తి పైకి వెళ్లిన పది నిమిషాలకే క్రిందకు వచ్చేసి వెళ్లిపోగా, బురఖా ధరించిన వ్యక్తి నలబై నిమిషాల తర్వాత బయటకు వెళ్లారని పోలీసులు సీసీ పుటేజీ ద్వారా తెలుసుకున్నారు.

#### వాచ్మెన్ త్రాగు నీటి కోసమని పైకెళ్లి చూస్తే హత్యకు గురై కనిపించిని షేక్ అబ్దుల్లా, రిజ్వానా :

గురువారం రాత్రి 8 గంటల సమయంలో అపార్ట్ మెంట్ లో వాచ్ మెన్ గా పనిచేస్తున్న రాజేశ్ షేక్ అబ్దుల్లా కు ఫోన్ చేశాడు. ఆయన తీయకపోవడంతో పడుకున్నారేమో అనుకున్నాడు. శుక్రవారం ఉదయం 10 గంటల సమయంలో త్రాగునీరు తెచ్చుకునేందుకు వాచ్ మెన్ పైకి వెళ్లాడు. డూప్లెక్స్ హౌజ్ కు తలుపులు పెట్టి లేదు. తట్టగానే తెరుచుకున్నాయి. దీంతో ఆయన అపార్ట్ మెంట్ లో నివాసం ఉండే వారికి సమాచారం ఇచ్చాడు. వారు కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా ఉన్న జుల్ఫీ దృష్టికి తీసుకువెళ్లారు. వారందరు వచ్చాక రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్, ఇనెస్పెక్టర్ క్యాస్ట్రో కు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చి చూడగా వృద్ధ దంపతులిద్దరు హత్యకు గురై కనిపించారు. రిజ్వాన బెడ్ మీద పడి ఉండగా, షేక్ అబ్దుల్లా ఇంటి గడప వద్ద బోర్లా పడి ఉన్నాడు. ఆయనకు పొట్టలో ఎడు కత్తిపోట్లు ఉన్నట్లు పోలీసులు తెలి పారు. రిజ్వాన కు కడుపులో కత్తిపోట్లు ఉన్నాయన్నారు.

#### వివరాలు సేకరించిన పోలీసులు

సంఘటన స్థలానికి రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్, అడిషనల్ డీసీపీ కె. శ్రీనివాసరావు, రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో లు సంఘటన స్థలానికి చే రుకుని వివరాలు సేకరించారు. క్లూస్ టీమ్ ను రప్పించి వేలి ముద్రల నమునాలను సేకరిం చారు. డాగ్ స్క్వాడ్ బృందం సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలన చేశారు. బీరువా అంతా తెరిచి ఉందని, సూట్ కేసులన్ని తెరిచి చిందర వందరం చేసి ఉన్నట్లు పోలీసులు గమనించారు. స్థలానికి సంబందించిన జిరాక్స్ కాపీలను చింపి పడవేసి ఉండటాన్ని పోలీసులు గుర్తించారు. హత్య కు ఉపయోగించిన కత్తి కీ సంబందించిన కవర్ ను అక్కడ పెట్టి మరచి పోయారు.

#### దొంగతనం కోసం వచ్చి హత్య చేశారా.. ? మరేమైన కారణాలు ఉన్నాయా.. పరిశీలిస్తున్నాం : డీసీపీ చింతమనేని శ్రీనివాస్

జన చైతన్య పేజ్ – 2 లో నిర్మించుకున్న అపార్ట్మెంట్ కు నలబై రోజుల క్రితం రెడ్ హిల్స్ నుంచి వచ్చిన షేక్ అబ్దుల్లా, రిజ్వాన లది ఆస్తి కోసం హత్య నా, లేదా దొంగతనానికి వచ్చిన వారు ఈ ఘాతుకానికి పాల్పడ్డారా తెలియాల్సి ఉంది. గురువారం సాయంత్రం అపార్ట్మెంట్ కు ఫిజియోథెరఫీ చేస్తామని వచ్చిన వారు ఎవరై ఉంటారనే కోణం లో దర్యాప్తు చేస్తున్నాం. ఒక పురుషుడు, బురఖా ధరించిన ఓ స్త్రీ మగ వ్యక్తి వేషంలో వచ్చారని, దీనిని బట్టి ఫిజియోథెరఫీ చేయడానికి వచ్చిన వారే ఈ హత్యకు ప్పాడి ఉండవచ్చని కూడా అనుమానాలు కలుగుతున్నాయన్నారు. సీసీ పుటేజీ, వేలి ముద్రలు సేకరించాం. డాగ్ స్క్వాడ్ బృందాలను రప్పించి వివరాలు సేకరించడం జరిగిందన్నారు. పోన్ ద్వారా ఎవరెవరితో మాట్లాడారనే విషయంపై దర్యాప్తు చేస్తున్నామన్నారు. త్వరలోనే నిందితులను పట్టుకుంటామన్నారు. అందుకోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు.

#### వీధి దీపాలు వెలుగడం లేదు, పోలీస్ పెట్రోలింగ్ చేయడం లేదు :

జనచైతన్య హౌసింగ్ సొసైటీ లో ఐదు నుంచి ఆరు కాలనీలు ఉన్నాయని, ఇక్కడ వీధి దీపాలు వెలుగడం లేదని కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు జుల్ఫీ అన్నారు. ఈ విషయమై ఎన్ని సార్లు అధికారులకు విన్నవించుకున్న ఫలితం లేకుండా పోయిందన్నారు. పోలీస్ పెట్రోలింగ్ కూడా సరిగ్గా చేయడం లేదని, తమ కాలనీకి రక్షణ లేకుండ పోయిందన్నారు. ఇప్పటికైన పోలీస్ పెట్రోలింగ్ పెంచాలన్నారు. వీధి దీపాల కోసం అనేక సార్లు రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయం లో, పెట్రోలింగ్ కోసం అనేక మార్లు రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ జుల్ఫీ తెలిపారు.

#### షేక్ అబ్దుల్లా తరచు ఎవరిని కలిసేవాడు. ఎవరెవరితే మాట్లాడేవాడు అని డ్రైవర్ ను అడిగి విచారణ చేస్తే నిజాలు తెలిసే అవకాశం ?

షేక్ అబ్దుల్లా దగ్గర పనిచేసే డ్రైవర్ ను విచారించి అతని దగ్గరకు ఎవరెవరు వచ్చేవారు. ఎవరితో మాట్లాడేవారు అనే వివరాలు సేకరిస్తే మరిన్ని నిజాలు తెలిసే అవకాశం లేకపోలేదు. ఆ కోణంలో కూడా పోలీసులు దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉంది.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను దివ్యాంగులు

# పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలి


### జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్


వికలాంగులకు ట్రై సైకిళ్లను పంపిణీ చేస్తున్న కలెక్టర్ సంతోష్

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 6 (ప్రభాత ఉదయం) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలను దివ్యాంగులు పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. శుక్రవారం ఐడీఓసీ సమావేశం హాల్ నందు మహిళలు,శిశు, వయోవృద్ధులు,దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో అలిమ్కో సంస్థ ద్వారా జిల్లాలోని 93 మంది దివ్యాంగులకు రూ.21.27 లక్షలతో 114 పరికరాలను గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సమాజంలో ప్రతి దివ్యాంగులు అభివృద్ధి చెందడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యంమని తెలిపారు. దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం ఎప్పుడూ వినడానికి, పరిష్కరించడానికి సిద్ధంగా ఉంటుందని తెలిపారు.కేంద్ర ప్రభుత్వ మద్దతుతో ఆర్టిఫిషియల్ లింబ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సహకారంతో జిల్లాలోని గట్టు మండలంలో గత సెప్టెంబర్ 28న నిర్వహించిన ప్రత్యేక శిబిరంలో అర్హులైన దివ్యాంగులను గుర్తించి, ఇప్పుడు వారికి అవసరమైన అత్యాధునిక పరికరాలను అందజేస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగుల సంక్షేమం కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాలను అమలు చేస్తున్నాయని,అందులో భాగంగా ప్రతి దివ్యాంగుడు %ఖణ×ణ% కార్డ్ పొందడం ద్వారా దేశంలో ఎక్కడైనా ఆయా సదుపాయాలు పొందగలరని అన్నారు.ప్రభుత్వం ద్వారా రూ.4000 పింఛన్, ఉద్యోగాల్లో 4% రిజర్వేషన్,ఆర్థిక సహాయ సబ్సిడీలు వంటి అనేక పథకాలు అమలులో ఉన్నాయని వివరించారు.ట్రైసైకిళ్లు 28, బ్యాటరీతో నడిచే ట్రైసైకిళ్లు 35,వీల్ చైర్లు 7,వాకింగ్ స్టిక్స్ 8,క్రచెస్ 4,బీటీఈ డిజిటల్ హెయిరింగ్ ఎయిడ్స్ (జింక్ ఎయిర్ బ్యాటరీస్‌తో) 16, టీఎల్ యం కిట్లు 12,సుగమ్య కేన్ 2 ,స్క్రీన్ రీడర్‌తో కూడిన స్మార్ట్‌ఫోన్‌లు 2 పంపిణీ మొత్తం 114 పరికరాలు చేయడం జరిగిందని తెలిపారు.మీరు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు.ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకుంటూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలాని సూచించారు. గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ... దివ్యాంగుల కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని తెలిపారు.కేంద్ర ప్రభుత్వ సహకారంతో అలిమ్కో సంస్థ ద్వారా ట్రైసైకిళ్లు,బ్యాటరీ ట్రైసైకిళ్లు,వీల్ చైర్లు, అవసరమైన ఇతర పరికరాలను పంపిణీ చేస్తునట్లు తెలిపారు.దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని తెలిపారు.జిల్లాలో 93 మంది దివ్యాంగులకు రూ. 21.27 లక్షల విలువైన 114 పరికరాలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. దివ్యాంగులకు అందించిన పరికరాలను సమర్థవంతంగా ఉపయోగించాలని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు అందించేందుకు ప్రభుత్వంతో కలిసి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ రావు,జిల్లా సంక్షేమ అధికారి సునంద,ఆల్మికో ప్రతినిధి సునీత దాస్,దివ్యాంగులు,తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలకు ఈద్ ఉల్ అదా (బక్రీద్) శుభాకాంక్షలు

### సయ్యద్ హిదాయతుల్లా షఫీ



బుద్వేల్, జూన్ 6 (ప్రభాత ఉదయం): హ్యాపీ హెూమ్స్ కాలనీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, గోల్డెన్ హెూమ్స్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సయ్యద్ హిదాయతుల్లా షఫీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలకు ఈద్ ఉల్ అదా ( బక్రీద్ ) పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని ఆకాంక్షించారు . బక్రీద్ త్యాగానికి ప్రతీక అని గుర్తు చేసుకున్నారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అల్లాహ్ ను ప్రార్థిస్తున్నానన్నారు


హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ


శాసన మండలి సభ్యులు మీర్జా రహ్మత్ బేగ్


మాజీ కౌన్సిలర్ మహ్మద్ షరీఫ్


రాఘవేంద్రకాలని మజ్లిస్ అధ్యక్షుడు మహ్మద్ అర్బాజ్

## నగర ప్రజలకు ఈద్ ఉల్ అదా (బక్రీద్) శుభాకాంక్షలు తెలిపిన అసదుద్దీన్ ఓవైసీ, మీర్జా రహ్మత్ బేగ్, మహ్మద్ షరీఫ్, మహ్మద్ అర్బాజ్ లు

బుద్వేల్, జూన్ 6 (ప్రభాత ఉదయం) : నగర ప్రజలకు మజ్లిస్ పార్టీ అధ్యక్షుడు, హైదరాబాద్ పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్ ఓవైసీ బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. హిందూ, ముస్లిం లందరూ కలిసిమెలిసి ఉండాలని కోరుకున్నారు. త్యాగానికి ప్రతీక బక్రీద్ అని గుర్తు చేశారు. బక్రీద్ పండుగను ప్రజలందరూ, ముఖ్యంగా ముస్లిం సోదరులు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని శాసనమండలి సభ్యులు మీర్జా రహ్మత్ బేగ్ తెలిపారు. ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు మాజీ కౌన్సిలర్ మహ్మద్ షరీఫ్, రాఘవేంద్ర కాలనీ మజ్లిస్ అధ్యక్షుడు మహమ్మద్ అర్బాజ్ బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు.


మాజీ కౌన్సిలర్లు సోమారం రవీందర్, ఎస్ వెంకటేశ్, వై శ్రీధర్, మహ్మద్ షరీఫ్ లు

## ఒకే చోట నలుగురు మాజీ కౌన్సిలర్లు

బుద్వేల్, జూన్ 6(ప్రభాత ఉదయం) : వారంతా మాజీ కౌన్సిలర్ లు. రాజేంద్రనగర్ మున్సిపాలిటీ లో 2000 సంవత్సరంలో కలిసి కౌన్సిలర్ లుగా పని చేశారు. ఈ నెల 5వ తేదీన నగరంలో జరిగిన అలనాటి మున్సిపల్ కమిషనర్, ప్రస్తుత మూసి రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్ ఎక్సిక్యూటివ్ డైరెక్టర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి కుమార్తె వివాహం కు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆనందంతో గడిపారు.

## పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్


దుర్గా నగర్ లో శ్రీ త్రిపుర జూనియర్ కళాశాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్, జూన్ 6 (ప్రభాత ఉదయం) కాటేదాన్ లో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. గురువారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ లోని దుర్గ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ త్రిపుర జూనియర్ కళాశాలను ఎమ్మెల్యే కళాశాల సిబ్బందితో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం విద్యాసంస్థలు పాటుపడాలని సూచించారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.విద్యా రంగంలో సమగ్ర అభివృద్ధి కోసం కలిసికట్టుగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో కళాశాలలు ముందుకు రావాలని ఆయన కోరారు. అలాగే, విద్య ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండేలా ఫీజుల విషయంలో కొంత వెసులుబాటు చూపించే దిశగా యాజమాన్యాలు చొరవ చూపాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని, నాణ్యతతో కూడిన బోధన, మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాలని సూచించారు కాలేజీ ప్రారంభానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ని శ్రీ త్రిపుర జూనియర్ కాలేజ్ కరస్పాండెంట్ సి.హెచ్. సురేష్ బాబు శాలువా కప్పి పుష్పగుచ్చంతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ప్రేమ్ దాస్ గౌడ్, నాయకులు నత్తి ధనుంజయ, భాస శ్రీనివాస్, గట్టయ్య, శ్రీధర్ గౌడ్, లక్ష్మారెడ్డి, కోట పవన్ కుమార్, రాము, ప్రిన్సిపల్ రాజు నాయక్ చౌహాన్, వైస్ ప్రిన్సిపల్ సుధా సింగ్, నోముల మల్లేష్, రామారావు, లెక్చరర్లు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం పేదవాడి

# సొంత ఇంటి కలను సహకారం చేసింది

**ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్**

**అవినీతికి తావు లేకుండా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక**

**అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తాం**

**రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరే విధంగా సమిష్టిగా కలిసి పని చేయాలి**



వరంగల్ జూన్ 6 (ప్రభాత ఉదయం బ్యూరో): వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రం లోని గాయత్రి ఫంక్షన్ హాల్ నందు పర్వతగిరి మండల పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు,ఎంపీ కడియం కావ్య , జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ తో కలిసి 249 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సుమారు 12 కోట్ల 45 లక్షల రూపాయలు విలువ గల మంజూరు పత్రాలను అందజేశారు. తొలుత ఎమ్మెల్యే నాగరాజు కు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి మహిళల కోలాటాల నడుమ ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ... వర్ధన్నపేట నియోజకవర్గంలో 90శాతం అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని, ఎక్కడా అవినీతి లేకుండా లబ్ధిదారుల ఎంపిక జరిగిందని ఇందుకు ఇందిరమ్మ కమిటీ సభ్యులకు, గ్రామ, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో పదవులు, పథకాలు అమ్ముకున్నారని, కానీ ఇప్పుడు అలా కాదని అన్నారు. ఎదుటి వారు తప్పుచేశారని మనం చేయవద్దని, మనం నిజాయితీగా పని చేద్దామని, పేద ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారికీమనకు తోచిన సహాయం చేద్దామని పిలుపునిచ్చారు. గ్రామాలలో అందరినీ సమన్వయం చేసుకొని సమిష్టి నిర్ణయంతో లబ్ధిదారుల ఎంపిక జరగాలని అన్నారు. వచ్చే మూడు ఏళ్లలో అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వస్తాయని హామీ ఇచ్చారు. ఎక్కడా, ఎవరికీ నయా పైసా ఇవ్వొద్దని సూచించారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరే విధంగా మనమందరం సమిష్టిగా కలిసి పని చేద్దామని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం దోచుకున్న సొమ్ము అంతా సోషల్ మీడియాలో పెట్టి కాంగ్రెస్ పార్టీ మీద బురద జల్లే ప్రయత్నం చేస్తూ ప్రజలను మభ్యపెడుతూ నాటకాలు ఆడుతూ ఇప్పుడు కొత్తగా కవిత మళ్లీ తెలంగాణలో దోచుకునేందుకు జాగృతి అని మళ్లీ తెరమీదకి వస్తున్నారని ఆరోపించారు. వారి మాటలకు ప్రజలు మోసపోవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, హౌసింగ్ పీడీ, ఏఈ, డిఈ అధికారులు, పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా దుర్గామాత అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన

**ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు**

**కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్**

కూకట్‌పల్లి,జూన్ 6 (ప్రభాత ఉదయం) ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ దీన్ దయాల్ నగర్ కాలనీలో దుర్గామాత అమ్మవారు ప్రతిష్ట కార్యక్రమంలో బస్తీ వాసులు, వేద పండితుల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాలనీ అధ్యక్షుడు విజయభాస్కర్ రెడ్డి, కార్యదర్శి హరి ప్రసాద్ నాయుడు ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ విగ్రహ ప్రతిష్ట, శాంతి కళ్యాణంలో పాల్గొని అమ్మవారి కృప కటక్షాలకు పాత్రులయ్యారు. అనంతరం అన్నవితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, గాదే శివ చౌదరి, శ్రీనివాసరెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, దుర్గయ్య, లక్ష్మణ్ రెడ్డి, ముత్యాల రెడ్డి, సాయిరాం, బన్నీ, సంజు, కుర్మయ్య, మల్లేష్, పాషా, యాదగిరి, రాజు, శ్రీకాంత్ పూజలో పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో

# అనుభవజ్ఞులచే బోధన

గద్వాల ప్రతినిధి, జూన్ 6(ప్రభాత ఉదయం)ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన జరుగుతుందని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేవతి అన్నారు. శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ సార్ బడిబాట కార్యక్రమంలో భాగంగా జాంపల్లిలో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం రేవతి మాట్లాడుతూ...విద్యార్థులు అన్ని విధాల అభివృద్ధి చెందేలా చూసే శక్తి ప్రభుత్వ పాఠశాలల్లో ఉందన్నారు విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా తల్లిదడ్రులు చూడాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థి మానసికంగా ఎదుగుతాడన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలో

# పిల్లలను చేర్పించాలి

**బడిబాట కార్యక్రమంలో తల్లిదండ్రులకు అవగాహన కలిగిస్తున్న ఉపాధ్యాయులు**

**ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందజేస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి**

వరంగల్ జూన్ 6,(ప్రభాత ఉదయం బ్యూరో) ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ బడిలోనే పిల్లను చేర్పించాలని ఉపాధ్యాయులు ఇంటింటికి ప్రచారం చేస్తూ తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా కేసముద్రం మండల పరిధిలోని కలవల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలకు దీటుగా 10వ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు తెలిపారు. వివిధ విజ్ఞాన పోటీల్లో విద్యార్థులు పాల్గొనడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందజేస్తున్న సౌకర్యాలను విద్యా ప్రమాణాలను తెలియజేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందజేయడం జరుగుతుందని అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉంటారని, మధ్యాహ్న భోజనం ,డ్రస్సులు పాఠ్యపుస్తకాలు నూతన సాంకేతిక పరిజ్ఞానం అందజేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



## దిల్‌కుష్‌నగర్‌లో మురుగునీటి శాశ్వత పరిష్కారం చేపట్టాలి

**ఐడిపీఎల్ జనరల్ మేనేజర్ కి వినతి పత్రం**

**అందించిన కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి**

కూకట్‌పల్లి,జూన్ 6 (ప్రభాత ఉదయం) బాలానగర్ డివిజన్ పరిధిలో గల దిల్ కుష్ నగర్ లో శాశ్వతంగా మురుగునీటి సమస్యను పరిష్కరించాలని బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ అవుల రవీందర్ రెడ్డి దిల్ కుష్ నగర్ లో మురుగునీటి శాశ్వత సమస్య పరిష్కారం కోసం ఐడీపీఎల్ ఓపెన్ బౌండ్రీ ల్యాండ్ నుండి పైప్ లైన్ కలపాలని కోరుతూ ఐడీపీఎల్ హైదరాబాద్ ఐడిపిఎల్ జనరల్ మేనేజర్ వైట్క ఆర్ కే రెడ్డి కి లిఖిత పూర్వకంగా వినతి పత్రం అందజేశారు. అనంతరం ఐడిపిఎల్ జనరల్ మేనేజర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దిల్ కుష్ నగర్ కాలనీ అధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ ముజీబ్ , ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఖాదర్ హుస్సేన్ ,జాయింట్ సెక్రటరీ మొమమ్మద్ ముక్తార్ నాయకులు దేవులపల్లి కృష్ణామూర్తి పాల్గొన్నారు .



## రేషన్ షాపుల వద్ద

# బారులు తీరిన జనం!

**సాఫ్ట్వేర్ అప్డేట్ లేక అవస్థలు పడుతున్న లాబ్జిదారులు**

**లబ్ధిదారుడు ఆరుసార్లు ముద్రలు వేయవలసిన పరిస్థితి**

**రేషన్ బియ్యం పొందడానికి లాబ్జిదారునికి అర్ధ గంట సమయం**

వరంగల్ జూన్ 6, (ప్రభాత ఉదయం బ్యూరో) ఉమ్మడి వరంగల్ జిల్లాలో రేషన్ షాపులో వద్ద మూడు నెలల బియ్యం పొందడానికి లబ్ధిదారులు బారులు తీశారు. ప్రతి రేషన్ షాప్ దగ్గర ఉదయం ఏడు గంటలకు లబ్ధిదారులు నిలబడుతున్నారు. మూడు నెలలకు గాని రేషన్ బియ్యం ఒకేసారి ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయం తీసుకోవడం హర్షినియమే అయినప్పటికీ సాఫ్ట్వేర్ అప్డేట్ చేయకపోవడంతో ఆరుసార్లు వేలిముద్రలు తీసుకోవడం బియ్యం తూకం చేయడం వలన లబ్ధిదారునికి అర్ధ గంట టైం పడుతుందని వాపోతున్నారు. దీంతో లబ్ధిదారులు గంటల తరబడి ఎండలో లైన్లో నిలబడవలసిన పరిస్థితి ఏర్పడిందని పాపుతున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రేషన్ షాప్ లో వద్ద లబ్ధిదారులు డీలర్లు అవస్థలు పడుతున్నారు. దీనికి తోడు సన్న బియ్యం ఇవ్వడంతో ప్రతి లబ్ధిదారి బియ్యం వదులుకునే పరిస్థితిలో లేకపోవడంతో రేషన్ షాపుల ముందు క్యూ లైన్లు ఏర్పడడం శోచనీయం. గతంలో నెలకొకసారి ఇచ్చిన సమయంలో సాఫ్ట్వేర్ పనిచేయక సర్వర్ పనిచేయక 15 రోజుల కాలం పట్టేది. అలాగే లబ్ధిదారు దొడ్డు బియ్యం తీసుకోకపోవడం వలన అక్రమ వ్యాపారాలకు అవకాశం జరిగేది. దీంతో పెద్దగా ఇబ్బంది కనిపించే అవకాశం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం మిషన్లో సాఫ్ట్వేర్ సవరించి మూడు నెలలకు గాను ఒకేసారి ముద్ర వేయించుకునే విధంగా సరిచేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు.



## నకిలీ క్రిమిసంహారక మందులు విత్తనాలు విక్రయిస్తున్న ముఠాలు అరెస్టు

వరంగల్ జూన్ 6, (ప్రభాత ఉదయం బ్యూరో) వరంగల్ జిల్లాలో నకిలీ క్రిమిసంహారక మందులు విక్రయిస్తున్ రెండు ముఠాలను వేరువేరు ఘటనలో పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రముఖ కంపెనీల పేరుతో పురుగుమందులు నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న ఏడుగురిని అరెస్ట్ చేశారు. ఈ ముఠాల నుంచి దాదాపుగా రూపాయలు 63.62,000 విలువ గల పురుగుమందులు నకిలి విత్తనాలు స్వాధీనం చేసుకున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. జిల్లాలో నకిలీ విత్తనాలు , క్రిమిసంహారక మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సి పి హెచ్చరించారు.



## కాంగ్రెస్‌తోనే పేదలకు

# సొంతింటి కల సాకారం

**ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

వరంగల్ జూన్ 6, (ప్రభాత ఉదయం బ్యూరో) కాంగ్రెస్ తోనే పేదలకు సొంతింటి కల సాకారం అవుతుందని, పేద ప్రజల జీవితాల్లో నేడు అసలైన పండుగ వాతావరనం కనిపిస్తుందని, వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యేదొంతి మాధవరెడ్డి రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా శుక్రవారం నర్సంపేట పట్టణానికి చెందిన, 01,04,14,15,17,18,వార్డుల్లో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇండ్లకు ఎమ్మెల్యే ముగ్గులు పోయించి కొబ్బరికాయలు కొట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు లేని ఊరు ఒక్క గ్రామం కూడా లేదని, పదేళ్లలో పరిపాలించిన బి ఆర్ స్ పాలకులు ఒక్క ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు, పేద ప్రజల సంక్షేమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు, అర్హులకు మాత్రమే ఇళ్లు ఇచ్చేలా ప్రభుత్వ యంత్రాంగం, ప్రత్యేక దృష్టి సారించాలన్నారు, ప్రజా ప్రభుత్వంలో అర్హులకు న్యాయం చేయాలనేదే నా ఆకాంక్షాన్ని, ప్రతిపక్షాల మోసపూరిత మాటలలో పడద్దని అన్నారు, ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### జనం సాక్షి ఎడిటర్ జనం సాక్షి టీవీ ఎడిటర్

# ఎంఎం రెహమాన్‌పై అక్రమ కేసు ఎత్తివేయాలి



నిరసన వ్యక్తం చేస్తున్న పాత్రికేయులు

**యు డబ్ల్యూ జే ఐ జే యు జిల్లా అధ్యక్షుడు రవీందర్ రెడ్డి**

**అంబేద్కర్ చౌరస్తాలో నిరసన**

**టి యు డబ్ల్యూ జే (ఐజేయు) జోగులాంబ గద్వాల జిల్లా ఆధ్వర్యంలో గద్వాల డిఎస్పి మొగులయ్యకు, కలెక్టరేట్ సూపరిండెండ్ కరుణాకర్ కు వినతి పత్రాలు అందజేత**

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 6(ప్రభాత ఉదయం) అక్రమంగా అన్యాయంగా జనం సాక్షి ఎడిటర్ రహమాన్ పై పోలీసులు కేసు నమోదు చేయడానికి నిరసిస్తూ శుక్రవారం టి యు డబ్ల్యూ జే ఐ జే యు జిల్లా అధ్యక్షుడు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఆంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం గద్వాల డీఎస్పీ మొగులయ్య, కలెక్టరేట్ సూపర్డెంట్ కరుణాకర్ వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి, రామకృష్ణ మాట్లాడుతూ... బుధవారం (ఈనెల నాల్గవ తేదీన) రోజున జోగులాంబ గద్వాల జిల్లా పరిధిలోని ఆలంపూర్ నియోజకవర్గ రాజోలి మండలంలోని పెద్ద ధన్వాడ గ్రామ సమీపంలో ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణం దగ్గర జరిగిన గొడవలో జనం సాక్షి, జనం టీవీ ఎడిటర్ ఎంఎం రహమాన్ పై అన్యాయంగా, అక్రమంగా కేసు నమోదు చేసి ఎఫ్ ఐ ఆర్ లో ఏ2 నిందితునిగా చేర్చారన్నారు. వాస్తవంగా ఈనెల 4వ తేదిన పత్రిక ఎడిటర్ బుధవారం హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీలో ఉన్నాడు. దీనికి తగ్గ సాక్షాలు ఉన్నాయన్నారు. కానీ ఫ్యాక్టరీ యజమాన్యం అన్యాయంగా, దుర్మార్గంగా ఈ కేసులో సంబంధంలేని వ్యక్తులపై ఫిర్యాదు చేసి ఇబ్బందులకు గురి చేసేలా చూస్తున్నారని దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఘర్షణలకు సంబంధం లేని, సంఘటన స్థలం దగ్గర లేని పత్రిక ఎడిటర్ పై అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీవీ వెంకటేష్, ఆంధ్రప్రభ మధు, ఏబీఎన్ పురేందర్, హరికృష్ణ, మన తెలంగాణ ముస్తఫా, సిరాజ్, 4 టీవీ ఇబ్రహీం, చుక్క సుదర్శన్, కిరణ్, జహీర్, ఇస్మాయిల్, ఆనంద్, మూర్తి, సంగమేశ్వరప్ప, రామాంజనేయులు, నరసింహులు, మహబూబ్, గోపాల్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం

## రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 6(ప్రభాత ఉదయం) సమస్యల పరిష్కార వేదికలుగా రెవెన్యూ సదస్సులు కలెక్టర్ సి. నారాయణ రెడ్డి.రెవెన్యూ సంబంధిత భూ సమస్యల పరిష్కారానికి భూభారతి రెవెన్యూ సదస్సులు వేదికలుగా నిలువాలని కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులకు సూచించారు.శుక్రవారం కొత్తూర్ మండలం మల్లాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పాల్గొన్నారు. అర్జీదారుల సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, వాటిని ఆన్లైన్ లో నమోదు చేస్తున్నారా? అని అధికారులను ఆరా తీశారు. వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తులకు రసీదులు అందించాలని, సంబంధిత రిజిస్టర్లలో వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. దరఖాస్తుల స్వీకరణ, హెల్ప్‌డెస్క్‌లను, రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. సమస్యల వారీగా అర్జీలను విభజిస్తూ, పక్కాగా రికార్డులను పొందుపర్చాలని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. భూ సమస్యలున్న ప్రజలు ఈ సదస్సులకు హాజరై దరఖాస్తులు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. సదస్సులలో ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని, సానుకూలంగా ఉన్న సమస్యలను సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు. ఒకవేళ సమస్యను పరిష్కరించేందుకు నిబంధనలు అంగీకరించని పక్షంలో దరఖాస్తుదారుడికి ఆ విషయాన్ని స్పష్టంగా అర్థమయ్యే రీతిలో తెలియజేయాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ దరఖాస్తుదారులను పదేపదే తిప్పుకోకూడదని, సదస్సులో అర్జీలు అందించేందుకు వచ్చే వారితో సున్నితంగా వ్యవహరించాలని రెవెన్యూ బృందాలకు సూచించారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, పూర్తి రికార్డుల ఆధారంగానే వాటిని పరిష్కరించాలని తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సులు ముగిసిన మీదట క్షేత్రస్థాయిలో విచారణ జరపాల్సి ఉంటుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా చూడాలన్నారు. అర్హులైన వారికి పూర్తి న్యాయం జరిగేలా సానుకూల దృక్పథంతో పని చేయాలని, అప్పుడే భూభారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణకు సార్థకత చేకూరి, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా గ్రామంలోని కొందరు రైతులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వాటిని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరిస్తామని వారికి తెలిపారు. అందులో ముగ్గురు రైతులు మేం ముగ్గురం అన్నదమ్ములం తమకు ఉన్న భూమి ఒక్కరి పేరుమీదకు మారిందని ఒక్కరికే రైతు భరోసా వస్తుందని, భూమి ముగ్గురి పేర్ల మీదకు మార్చాలని, అట్టి సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ కు తెలిపారు. అందుకు కలెక్టర్ స్పందిస్తూ ఈ సమస్యను పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గ్రామంలో ఒకరి భూమికి ఉన్న హద్దులు, గట్టు, బాట లేకుండా ఆక్రమించుకొని సాగు చేయడం జరుగుతుందని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా అందుకు కలెక్టర్ స్పందిస్తూ అట్టి భూమిని సర్వేయర్ తో సర్వే చేయించి హద్దులు, గట్టు ఏర్పాటు చేయించాలని సంబంధిత రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ సదస్సులో కలెక్టర్ వెంట షాద్ నగర్ ఆర్డీఓ సరిత, తహశీల్దార్ రవీందర్ రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ జంగయ్య, సంబంధిత రెవెన్యూ అధికారులు, సిబ్బంది ఉన్నారు.



తమ సమస్యలను కలెక్టర్ నారాయణ రెడ్డికి వివరిస్తున్న రైతులు



### పండుగ గా శ్రీ ఆంజనేయ స్వామికి

# రజత కవచధారణ

ధరూర్, జూన్ 6(ప్రభాత ఉదయం) ధరూర్ మండలం పెద్ద చింతరేవుల శ్రీ ఆంజనేయ స్వామి మూల విగ్రహానికి వెండితో తయారుచేసిన కవచాన్ని శుక్రవారం ఉడిపి ఫలమారు ఉభయ పీఠాధిపతుల చేతుల మీదుగా కవచనాన్ని అలంకరింపజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆద్యకేశవాచారి, చైర్మన్ గిరి రావు ఆధ్వర్యంలో వామనాచారి కృష్ణాచారి మద్వాచారి తిరుమల్ ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా స్వామీజీలు మాట్లాడుతూ పెద్ద చింతరేవుల శ్రీ ఆంజనేయ స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం భక్తులకు మంత్ర అక్షతలు అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.



## పాఠశాలలు ప్రారంభించే నాటికి పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు అందించేలా చర్యలు

**జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి**

రంగారెడ్డి,జూన్06(ప్రభాత ఉదయం) పాఠశాలలు ప్రారంభించే నాటికి పాఠ్యపుస్తకాలు,స్కూల్ యూనిఫాంలు విద్యార్థిని,విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి, పిడిడిఆర్డిఏ,పిడి మెప్మా,ఇతర సంక్షేమశాఖ అధికారులతో కలెక్టర్ సి.నారాయణరెడ్డి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...పాఠ్యపుస్తకాలు,స్కూల్ యూనిఫాంలు,12వ తేదీ నాటికి అన్ని సంక్షేమ హాస్టల్స్ లో పాఠశాలలో,గురుకులాలలో పంపిణీ చేయాలని,లేని యెడల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,హాస్టల్స్ వార్డెన్లు ఏర్పాటు చేసుకోవాలని,ఎక్కడైనా ఇబ్బంది ఉంటే ఆయా శాఖల సంక్షేమ అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని,ఈ రెండు రోజుల్లో తెప్పించుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.సకాలంలో పిల్లలందరికీ యూనిఫాంలు,పుస్తకాలు,నోట్ పుస్తకాలు అందజేయాలని సంబంధిత అధికారులను శాఖల వారీగా సమీక్షిస్తూ సూచించారు.ఈ విషయంలో జిల్లా విద్యాధికారి ప్రత్యేక చొరవ చూపాలని ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు.పాఠశాలలు,హాస్టల్స్ పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని,మౌలిక సదుపాయాలు వెంటనే కల్పించాలని,చిన్నచిన్న సమస్యలు ఉంటే పరిష్కరించాలని,ఆవరణలలో పరిశుభ్రత,పచ్చదనం ఉండాలని,తాగునీటి వసతి వంటి సదుపాయాలు వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారులకు తెలిపారు.

### కేంద్ర ప్రభుత్వ పథకాలను

# ప్రజలకు వివరించాలి

**బిజెపి మండల అధ్యక్షులు జి.శ్రీపాద రెడ్డి**

కేటిదొడ్డి, జూన్ 6(ప్రభాత ఉదయం)కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బిజెపి మండల అ్యక్షుడు జి.శ్రీపాద రెడ్డి అన్నారు. పదకొండేళ్ల మోదీ పాలనపై శుక్రవారం కేటిదొడ్డి మండల కేంద్రంలో కార్యకర్తల సమావేశం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.మోదీ సాధించిన విజయా ల గురించి ఈ నెల 4 నుంచి 25వ తేదీ వరకు ప్రజలకు వివరించడానికి ప్రతీ కార్యకర్త, నాయకుడు సిద్ధంగా ఉండాలన్నారు. బీజేపీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ 11 సంవత్సరాల సుపరిపాలన గురించి కార్యకర్యలకు వివరించారు. 11 ఏళ్ల మోదీ పాలనలో సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తల పై ఉందన్నారు. దేశంలో గత 60 ఏళ్లుగా జరగని ఎన్నో అభివృద్ధి పనులు ఈ 11 ఏళ్లలో పూర్తి చేసి ఘనత ప్రధాని మంత్రి నరేంద్ర మోదీకి దక్కుతుందన్నారు. 370 ఆర్టికల్ రద్దు, త్రిబుల్ తలాఖ్ రద్దు ,వక్ఫ్ సవరణ చట్టం, అయోధ్య రామ మందిర నిర్మాణం ఇలా అనేక సాహొసపేత నిర్ణయాలు తీసుకుని అమలు చేయడం జరిగిందన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలలోకి తీసుకెళ్లి బీజేపీ పార్టీని బలోపేతం చేయాలని కార్యకర్తలను సూచించారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రాములు, మండల యూత్ నాయకుడు, కృష్ణ కాంత్, వాచ్ నాయక్, మాజీ ఎం పి టి సి రంగప్ప, రంగాపురం కృష్ణ, వీరన్న తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కేటీ దొడ్డి మండల బిజెపి అధ్యక్షులు జి.శ్రీపాద రెడ్డి

# ప్రశ్నించే తత్వాన్ని.. పౌరసమాజం అలవర్చుకోవాలి

**చచ్చిపోవడానికి సిద్ధమైన వాడు సైనికుడు..**
**పౌర సమాజ సైనికుడు..జర్నలిస్టు**
**25వేల ఆర్టీఐ ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చా..**
**2005లో సహ చట్టంతో,ప్రశ్నించే శక్తి పౌరసమాజానికి వచ్చింది..**
**కేంద్ర సమాచార మాజీ కమిషనర్ నల్సార్, యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ మాడభూషి శ్రీధర్**
**అనేక మంది అభాగ్యులకు అండగా గజ్వేల్ ప్రెస్ క్లబ్..**
**సమాజాభివృద్ధికి కృషి చేసే జర్నలిస్టులను సమాజం కాపాడుకోవాలి..**
**టీయూడబ్ల్యూజే(ఐజేయూ)రాష్ట్ర అధ్యక్షుడు ఖాజావిరాహత్ అలీ**



గజ్వేల్,జూన్ 06(ప్రభాత ఉదయం) ప్రశ్నించే తత్వాన్ని పౌరసమాజం అలవర్చుకోవాలని కేంద్ర సమాచార మాజీ కమిషనర్,నల్సార్ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ మాడభూషి శ్రీధర్ అన్నారు.గజ్వేల్ ప్రెస్ క్లబ్ 25 ఏళ్ల వేడుక సందర్భంగా జగదేవపూర్ మండల కేంద్రంలోని కేశిరెడ్డి ప్రవీణ్ రెడ్డి గార్డెన్స్ లో "జర్నలిస్టులు-విలువలు-పౌర సమాజం పాత్ర" అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన ప్రధాన వక్తగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ా%ఏకే-47 తుపాకి కాలిస్తే చావడం లేదా చంపడం మాత్రమే జరుగుతుందని, ఒక ప్రశ్న కోట్లాది మందిని ఆలోచింపజేస్తుందని తెలిపారు.చచ్చిపోవడానికి సిద్ధమైన వాడు సైనికుడైతే%ా %పౌర సమాజ సైనికుడు జర్నలిస్టు అని అన్నారు.సమాచార కమిషనర్ గా 25 వేల ప్రశ్నలకు జవాబులు ఇచ్చానని,జర్నలిస్టుగా ఎమర్జెన్సీ సమయంలో ఇందిరాగాంధీకి వ్యతిరేకంగా వార్తలు రాశానని గుర్తు చేశారు.తెలంగాణ కోసం 75 ఏళ్ల పోరాటం ఫలించడంలో తన పాత్ర కూడా ఉందని, రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్-3ని కేంద్ర ప్రభుత్వానికి గుర్తు చేసింది తానేనని చెప్పారు.తెలంగాణ సిద్ధించిన పేట సిద్దిపేట అని,70 సంవత్సరాల నుంచి పోరాటం చేసిన ఘనత ప్రజలదేనన్నారు.దేశంలో సమాజం ముఖ్యం..దేశంలో సమాజం ఉందా.? అని ప్రశ్నించారు.ఫస్ట్ ఎస్టేట్,రెండవ ఎస్టేట్ ను కలిపి మూడో ఎస్టేట్ ద్వారా ప్రపంచాన్ని నడుపుతున్నారని విమర్శించారు.4వ ఎస్టేట్ పునాదులు కదులుతున్న సందర్భంలో ఐదవ స్థభం అయిన సమాజం నాలుగవ స్థంబం అయిన జర్నలిజాన్ని నిలబెట్టాలని అన్నారు.డబ్బుతో గెలిచే ఎన్నికలు ఉన్నప్పుడు ఏ ఎస్టేట్ ఉండదని,ప్రభుత్వాలు,ముఖ్యమంత్రులు, ఎంపీలు,ఎమ్మెల్యేలు రియల్ ఎస్టేట్ చేస్తున్నాయన్నారు.రాజకీయ పార్టీలు ఎన్నికల్లో లక్షల కోట్ల రూపాయల విరాళాలు తీసుకోవడానికి వీలు లేదని,సుప్రీం కోర్టు విరాళాల సేకరణను తప్పుబట్టిందన్నారు.ఉద్యమం నుంచే పౌర సమాజం వచ్చిందని,పౌరసమాజం నుంచే హక్కుల సాధన జరుగుతోందన్నారు.

**అనేక మంది అభాగ్యులకు అండగా గజ్వేల్ ప్రెస్ క్లబ్..**

**ఖాజా విరాహత్ అలీ**

గజ్వేల్ ప్రెస్ క్లబ్ అనేక మంది అభాగ్యులకు అండగా నిలిచిందని,25 ఏళ్ల సుదీర్ఘ చరిత్రలో ఎందరో గొంతులేని ప్రజలకు గొంతుకగా నిలిచిందని టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర అధ్యక్షుడు ఖాజా విరాహత్ అలీ అన్నారు.ప్రజల కోసం పనిచేసే జర్నలిస్టులను ప్రజలు ఆదరిస్తారని,ఈ నిజం జగదేవపూర్ సదస్సుతో నిరూపితమైందన్నారు. గజ్వేల్ ప్రెస్ క్లబ్ విలువలతో కుడింది కాబట్టే 25యేండ్ల వేడుకలు విజయవంతంగా జరుగుతున్నాయన్నారు.జర్నలిజం వృత్తి పట్ల ప్రజలు ఏమనుకుంటున్నారో చర్చ పెట్టాలనే ఉద్దేశ్యంతోనే ఈ సభలు నిర్వహిస్తున్నామన్నారు. రైతుల ఆత్మహత్యల ఘోషను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి,బాధిత కుటుంబాలను ఆదుకోవడానికి గజ్వేల్ ప్రెస్ క్లబ్ అవిశ్రాతంగా కృషి చేసిందన్నారు. అనేక అంశాల్లో రాష్ట్రానికే ఆదర్శంగా గజ్వేల్ ప్రెస్ క్లబ్ నిలుస్తుందన్నారు.37 ఏళ్ల క్రితం గ్రామీణ ప్రాంత విలేఖరిగా పనిచేసిన తాను టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడి స్థాయికి ఎదగడం వెనక గజ్వేల్ ప్రెస్ క్లబ్ అందించిన ఉద్యమ స్ఫూర్తియేనని విరాహత్ స్పష్టం చేశారు.మాజీ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ పొత్తూరి వెంకటేశ్వర్ రావు చెప్పిన విధంగా గతంలో జర్నలిజమనే తులసి వనంలో అక్కడక్కడా గంజాయి మొక్కలు ఉంటే,ప్రస్తుతం గంజాయి వనంలో తులసి మొక్కలను వెతకాల్సి వస్తుందన్నారు.నిజాయితీగా పనిచేసే జర్నలిస్టులకు తమ సంఘం అండగా ఉంటుందని,దోపిడి కోసం మాత్రమే జర్నలిజం వృత్తిలోకి ప్రవేశిస్తున్న శక్తుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని విరాహత్ స్పదతం చేశారు.సోషల్ మీడియా వద్దనే హక్కుఎవరికీ లేదని, అది భావప్రకటన స్వేచ్ఛకు వేదిక అని ఆయన అన్నారు.ప్రధాన మీడియా తన భాధ్యతలను గుర్తెరిగి ప్రవర్తిస్తే సోషల్ మీడియాకు పెద్దగా పట్టింపు ఉండది కాదన్నారు.అయితే వికృత చేష్టలతో ఇతరుల మనోభావాలను దెబ్బతీసే హక్కు సోషల్ మీడీయాకు లేదన్నారు. మీడియా,సమాజం, మానవత్వం తెలియని వ్యక్తులు సమాజంలో అలజడి సృష్టిస్తున్నారని,నిజమైన జర్నలిస్టులను సమాజం కాపాడుకోవాలని ఆయన కోరారు. సమాజంలో జరుగుతున్న పెద దోరణులను గుర్తించి అణచివేయడానికే గజ్వేల్ ప్రెస్ క్లబ్ ఈ సదస్సులు నిర్వహిస్తోందని టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు రంగాచారి,ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్ అన్నారు.సమాజం కోసం పనిచేసే జర్నలిస్టులను ప్రజలు గుర్తించి కాపాడుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాంరెడ్డి,డిప్యూటీ తహసీల్దార్ రఘువీరారెడ్డి,ఫాక్స్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి,మాజీ ఎంపీపీ బాలేషం,మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి,ప్రెస్ క్లబ్ సభ్యులు సురేందర్,మధుసూదన్ రెడ్డి,నాయిని యాదగిరి,దాసరి కృష్ణ,మునీర్,నర్సింహా,బాల్ నర్సయ్య,పరశురాం,పరమేశ్వర్,కిరణ్,శ్రీకాంత్, బాలకృష్ణారెడ్డి,చిన్ని కృష్ణ,నర్సింలు,ఎల్లం, నాగవెంకట్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 6 (ప్రభాత ఉదయం)ఆపరేషన్ కగార్ ను నిలిపివేసి, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం జిల్లా కేంద్రంలో సీపీఐ, సీపీఐ(ఎం) ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వామపక్ష, అఖిలపక్ష పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వామపక్ష నాయకులు మాట్లాడుతూ.. దేశంలో ఉగ్రవాదులతో చర్చలు జరిపిన ప్రభుత్వం అసమానతల కోసం పోరాటం చేస్తున్న మావోయిస్టులను అతి కిరాతకంగా ఎన్కౌంటర్ లో చంపడం దుర్మార్గం అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చుకొని మావోయిస్టుల తో శాంతి చర్చలు జరిపి జనజీవన ప్రవంతిలో కలిసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అటవీ ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే అందుకే మావోయిస్టులను అంతం చేయాలని చూస్తుందని అన్నారు. 2026 లో ఆపరేషన్ కాగర్ పేరుతో మావోయిస్టు లను అంతం చేయాలనే దురుద్దేశంతో బిజెపి ప్రభుత్వం అత్యంత దుర్మార్గమైన చర్యకు పాల్పడుతుందని ఆరోపించారు. మావోయిస్టులు ఈ దేశ పౌరులేనని భారత రాజ్యాంగంలో జీవించే హక్కు ప్రతి మనిషికి కల్పించిందని రాజ్యాంగాన్ని ఉల్లంఘించి మనిషిని మనిషి చంపుకోవడం ఏంటని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన మొండి వైఖరిని విడనాడి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఅర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు, సీపీఐ జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు, సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి, సీపీఐ, సిపిఎం, బిఆర్ఎస్, కాంగ్రెస్,ఎం ఎల్ న్యు డెమోక్రసీ పార్టీ, బీఆర్ఎస్ వి, రైతాంగ సమితి ,ఏఐటియుసి, సిఐటియు, ఏఐఎస్ఎఫ్, తదితర సంఘాల నాయకులు కుర్వ పల్లయ్య, జి గోపాల్, గోపాలరావు, సుభన్, ఫయాజ్, కార్తీక్, వాల్మీకి, ఆశన్న, రంగన్న, నరసింహులు, ప్రవీణ్ , ధర్మాన, తిమ్మప్ప, మస్తాన్, చిన్న, రవి,తదితర నాయకులు పాల్గొన్నారు.





## వరుసగా వేరుశనగ పంట సాగు చేయకూడదు

**ఏఈఓ భరత సింహ్మా వేరు శనగ పంటల పరిశీలన**

గద్వాల ప్రతినిధి, జూన్ 6 (ప్రభాత ఉదయం)కేటిదొడ్డి మండలం చింతలకుంట క్లస్టర్ పరిధిలోని వేరుశనగ పంటలను శుక్రవారం ఏఈఓ భరత సింహ్మా పరిశీలించారు జరిగింది. ఈ సందర్భంగా పొలాల్లో వేరుకుళ్ల సంబంధిత తెగుళ్లు విస్తరించి ఉన్నట్టు గుర్తించారు. ముఖ్యంగా కొన్ని ప్రాంతాల్లో వేరుకుళ్ల ప్రభావం అధికంగా ఉండటాన్ని గమనించి సంబంధిత రైతులకు నిపుణుల సూచనల మేరకు తదుపరి సీజన్లో తప్పనిసరిగా పంట మార్పిడి పాటించాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఏఈఓ భరత సింహ మాట్లాడుతూ....వరుసగా వేరుశనగ పంట సాగు చేయకూడదన్నారు. వేరుశనగకు హోస్ట్ కాని పంటలుగా ఉండే మక్కజొన్న, జొన్న, సోయాబీన్, కందులు, పెసరపప్పు వంటివి విత్తాలని సూచించారు. పంటల మధ్యలో ధైన్చా లేదా సన్హెంప్ వంటి హరిత ఎరువుల పంటలను పండించి నేలలో కలిపితే నెమటోడ్స్ తీవ్రత తగ్గుతుందన్నారు. విత్తన శుద్ధి కోసం ట్రైకోడెర్మా, ఫ్సూడోమోనాస్ వంటి జీవ సారధ్యాలను వాడాలన్నారు నీమ్కేక్ పౌడర్, వెర్మికంపోస్ట్ వాడడం ద్వారా నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచవచ్చు అని రైతులకు వివరించారు.





## సొంత గ్రామ సమస్యల పరిష్కారమే మా లక్ష్యం

**చెన్నూరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జాడి రాజేందర్**

చెన్నూర్, జూన్ 06. (ప్రభాత ఉదయం): సొంత గ్రామంలోని సమస్యల పరిష్కరిస్తూ గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని కాంగ్రెస్ చెన్నూరు నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి జాడి రాజేందర్ అన్నారు. శుక్రవారం రోజున వెంకంపేట గ్రామం దుబ్బగూడెం కాలనీకి వెళ్ళు రోడ్డుపై భారీ గుంత ఏర్పడగా, గ్రామ యువకుల ద్వారా విషయం తెలుసుకున్న రాజేందర్ సొంత ఖర్చులతో మరమ్మత్తులు నిర్వహించారు. వర్షాకాల నేపథ్యంలో గుంత కారణంగా తీవ్ర ఇబ్బందులతో పాటు అత్యవసర సమయంలో అంబులెన్సు కూడా వెళ్ళడానికి వీలు లేకుండా పోయిందని, అలాంటి ఇబ్బందులనే దృష్టిలో ఉంచుకొని ముందు జాగ్రత్త చర్యగా రోడ్డు మరమ్మత్తులు నిర్వహించినట్లు రాజేందర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాడి శ్రీధర్, వర్షిత్, పసుల రాజసమ్మయ్య, మోతె శ్రీను, హరీష్, శివాజీ, సిద్దు తదితరులు పాల్గొన్నారు.



జనగామ జిల్లా నర్మెట మండలం వెల్దండ గ్రామంలో జరుగుతున్న రెవిన్యూ సదస్సు లో రైతులనుండి వినతిపత్రలను స్వీకరిస్తున్న కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

## భూ భారతితో రైతుల సమస్యలు శాశ్వతంగా పరిష్కారం

**జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

జనగామ, జూన్ 06 ( ప్రభాత ఉదయం): భూభారతి (ఆర్. వో. ఆర్) చట్టంతో రైతుల సమస్యలకు శాశ్వతంగా పరిష్కార మార్గాలు చూపుతాయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. శుక్రవారం భూభారతి రెవెన్యూ సదస్సు ల నిర్వహణ తీరును పరిశీలించేందుకు కలెక్టర్ నర్మెట మండలం వెల్దండ గ్రామపంచాయతీను,బచ్ న్నపేట మండలం లోని కోన్నె గ్రామంలో హై స్కూల్ ను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడారు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తులు పూర్తి చేసేటప్పుడు తమ సమస్యలను వివరించి చెప్పినప్పుడే పరిష్కారం లభిస్తుంది అన్నారు. దరఖాస్తు వ్రాసేటప్పుడు తగిన ఆధార పత్రాలను అధికారులకు చూపించాలని రైతులకు తెలియజేశారు. రెవెన్యూ అధికారులు కూడా రెవెన్యూ సదస్సులను సమర్థవంతంగా నిర్వహించాలని, రైతుల సమస్యలను పూర్తి వివరాలతో రికార్డులలో నమోదు చేయాలని తెలిపారు. సదస్సుకు వచ్చే ప్రతి ఒక్కరి వద్ద దరఖాస్తు స్వీకరించాలన్నారు. ఉదయం 9 నుండి సాయంత్రం 4 గంటల వరకు అధికారులు తప్పనిసరిగా విధులలో ఉండాలని అవసరమైతే సాయంత్రం 6 గంటల వరకు ఉండి రైతు సమస్యలను పరిష్కరించాలన్నారు. దరఖాస్తు చేయడం కోసం వచ్చే వారికి హెల్ప్ డెస్క్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని రైతులకు తెలియజేశారు. రైతుల సమస్యలను పరిష్కరించాలన్నదే ప్రభుత్వ చేయమని అన్నారు. ఈ సదస్సులో ఆర్డిఓ గోపి రామ్, నర్మెట, బచ్చన్నపేట తాసిల్దార్ లు రామానుజాచారి, ఫణి కిషోర్ రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్ బస్సులకు ఫిట్నెస్ చేయించుకోవాలి



**ఆర్టీవో శోభన్ బాబు**

వరంగల్ జూన్ 6, ( ప్రభాత ఉదయం బ్యూరో) వరంగల్ జిల్లాలోని ప్రైవేట్ స్కూల్ బస్సులకు వెంటనే ఫిట్నెస్ చేసుకోవాలని వరంగల్ ఆర్టీవో ఇన్చార్జ్ డిటిసి శోభన్ బాబు తెలిపారు .వరంగల్ ఆర్టీవో కార్యాలయంలో శుక్రవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు . రోడ్ సేఫ్టీ విషయాలపై అవగాహన కల్పించారు ఫిట్నెస్ చేసుకోవాలని ఆయన సూచించారు. వరంగల్ జిల్లాలో 350 ప్రైవేట్ స్కూల్ బస్సులు ఉన్నాయని అందులో 150 బస్సులు మాత్రమే ఫిట్నెస్ చేసుకున్నట్లు తెలుస్తుందన్నారు. ఫిట్నెస్ చేయించుకొని బస్సులకు ఆర్టీవో చట్టపరమైనచర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ

చెన్నూర్, జూన్ 06. (ప్రభాత ఉదయం): చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, సరోజన దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని చెన్నూరు పట్టణంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి సరోజన దంపతులు ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. వివేక్ వెంకటస్వామి సరోజన దంపతులు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి పేద ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటున్నారని, విశాఖ చారిటేబుల్ ట్రస్టు చే నిర్వహించబడుతున్న సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ పట్టణ అధ్యక్షుడు చెన్న సూర్య నారాయణ, మహ్మద్ జైనీల్ అబ్దీన్, తుమ్మల రఘునందన్ రెడ్డి, కోటపల్లి, భీమారం మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**

కూకట్‌పల్లి,జూన్ 6 (ప్రభాత ఉదయం) త్యాగానికి ప్రతీక అయిన పవిత్ర బక్రీద్ పండుగ సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఎల్లమ్మబండ పరిధిలోని గుడ్ విల్ హోటల్ చౌరస్తాలో గల ఈద్గా లో ముస్లిం సోదరులు ప్రార్థనలు చేసుకోవడానికి అనువుగా ఈద్గా స్థలాన్ని జిఎచ్ఎంసి సిబ్బందితో శుక్రవారం శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ బక్రీద్ పండుగను ముస్లిం సోదరులందరు ప్రశాంతమైన వాతావరణంలో ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. డివిజన్ ప్రజలందరికీ బక్రీద్ శుభాకాంక్షలు తెలియచేసారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, షౌకత్ అలీ మున్నా, సమ్మద్, ఖాజా, రాజుగౌడ్, జిహెచ్ఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608